ఆయకట్టు భూముల్లో ఉప్పునీరు

పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - అల్లవరం : అల్లవరం మండలం కొమరగిరిపట్నం, తుమ్మలపల్లి, ఆయకట్టు భూములు బెండా నార్త్ డ్రైన్ నుండి ఉప్పు నీరు రావడం వలన రైతులు ఆందోళన చెందుతున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల రబీ పంటల సాగుకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా అధికారులను ఆదేశించారు. పంట కాలువలు మురుగు కాలువలు రైతులకు ఇబ్బంది లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. అయితే బెండా నార్త్ డ్రైన్ రామేశ్వ రం అవుట్ఫాల్ స్లూయిజ్ బెండమూర్లంక ఆంజనేయ స్వామిగుడి వరకు ఉన్న వందలాది ఆయకట్టు భూములకు ఉప్పునీరు రావడంతో రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి అధికారులకు బెండ నార్త్ డ్రైన్ కొమరగిరిపట్నం వాటర్ ట్యాంక్ వద్ద ఉప్పునీరు పంటచేలలోనికి రాకుండా క్రాస్ బండ్ వేయమని మూడు నెలలు గా అధికారులకు తెలియజేస్తున్నప్పటికీ నిర్లక్ష్యం చూపించారని మండిపడుతున్నారు. తక్షణమే చర్యలు చేపట్టకపోతే రైతులందరూ రబి పంటకు నారుమళ్ళకు ఆటంకం కలుగుతోందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడానికి సిద్ధమవుతున్నారు.

తాటిపర్తిలో జనసేన, టీడీపీ ఘర్షణ

విశాలాంధ్ర - గొల్లప్రోలు : గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో తెలుగుదేశం, జనసేన కార్యకర్తల మధ్య ఘర్షణ ఏర్పడింది. స్థానికుల వివరాలు ప్రకారం గ్రామంలో అపర్ణాదేవి అమ్మ వారి ఆలయ బాధ్యతల కోసం ఇరువురు వర్గాల మధ్య మాట మాట పెరిగి ఉద్రిక్తత నెలకొంది. జనసేన నాయకులు కుంపట్ల సత్యనారాయణ ఆలయ తాళ్లం తీసుకొని వెళ్లటంతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆలయం వద్ద ధర్నా దిగటంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అనంతరం కాకినాడ డిఎస్పీ హనుమంతురావు టీడీపీ కార్యకర్తలతో మాట్లాడి ఆలయ కమిటీ ఏర్పాటు అయ్యే వరకు ఆలయ తాళం గ్రామ వీఆర్వో అప్పచప్పటం జరుగుతుందని తెలియజేసారు. దీనికి టీడీపీ కార్యకర్తలు అంగీకారం తెలపటంతో వివాదం సద్దుమణిగింది. డీఎస్పీ హనుమంతరావుతో పాటు పిఠాపురం సీఐ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్ఐ బాలాజీ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పవన్‌కళ్యాణ్ విజయంపై జనసైనికుల విందు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక విజయం పై గొల్లప్రోలు మండలం జనసైనికులు ఆదివారం చేబ్రోలు సత్తెమ్మ తల్లి ఆలయం వద్ద జనసైనికులకు విందు ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళితే గొల్లప్రోలు పట్టణం జనసేన పార్టీ నాయకులు బస్సా దుర్గాప్రసాద్, బస్సా చిట్టిబాబు, బస్సా రాజబాబు, కదారి నాయుడు, బుదం కాయల దొరబాబు, మామిడాల సూరిబాబు, జనసైనికుల ఆధ్వర్యంలో చేబ్రోలు సత్తమ్మ తల్లి ఆలయ సమీపంలో జనసేన పార్టీ టిడిపి కార్యకర్తలు కలిసికట్టుగా విందు ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుండి చేబ్రోలు పరిసర ప్రాంతాలు జనసైనికులతో సందడి సందడిగా మారింది. ఆలయం చుట్టుపక్కల ఎక్కడ చూసినా పండగ వాతావరణం కనిపించింది. జనసేన, టిడిపి కార్యకర్తలు పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు మారుమ్రోగాయి.

జ్యోతుల నెహ్రూ మంత్రి కావాలని జెడ్ రాగంపేట నుండి అన్నవరం పాదయాత్ర

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కందుల కొండయ్య చౌదరి (బాబ్జి), ఉండవల్లి వరప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 60 మంది సభ్యులు రాగం పేట గ్రామం నుండి అన్నవరం 50 కిలోమీటర్లు పాదయాత్ర ఆదివారం ఉదయం ప్రారంభించి జగ్గంపేట చేరుకున్నారు. జగ్గంపేటలో రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు స్వాగతం పలికి వారితో పాటు కొంత దూరం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అఖండ విజయం సాధించాలని అన్నవరం పాదయాత్ర మొక్కు కోవడం జరిగిందని అదేవిధంగా ప్రజా నాయకుడు అయినటువంటి జ్యోతుల నెహ్రూకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఆయన మంత్రి కావడంతో మెట్ట ప్రాంతం అభివృద్ధి చెందుతుందని సత్య దేవుడినిమొక్కుకుంటూ ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని ఆయన కరుణాకటాక్షాలతో జ్యోతుల నెహ్రూ మంత్రి పదవి చేపట్టడం ఖాయమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందుల బాబ్జి, ఉండవల్లి వరప్రసాద్, కందుల విశ్వేశ్వరరావు, బుద్దాల శ్రీను, బొడ్డు సూరిబాబు, దేవరపల్లి వెంకటేష్, కొడత బుజ్జి, అలమండ లక్ష్మణ్, గ్రామ టీడీపీ మహిళా అధ్యక్షురాలు సారిపల్లి సీతారత్నం మహిళలు పాల్గొన్నారు.

వైసీపీశ్రేణులపై దాడులు అమానుషం

విశాలాంధ్ర - పెదపూడి : వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలపై బిజెపి శ్రేణులు చేస్తున్న దాడులు అన్యాయమని అదేవిధంగా శిలాఫలకాలు, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయడం అధికార పార్టీ నాయకుల అవివేకమని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. మండలం గొల్లల మామిడాడలో పార్టీ నేతలు, కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ధైర్యంగా ఉండాలని పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌ని కలిసి దాడులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే అధికారుల స్పందించి గ్రామాల్లో పోలీస్ పికెటింగ్ పెంచడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు కమిటీగా ఏర్పడి అధికార పార్టీ దాడులను సంఘటితంగా ఎదుర్కోవాలని ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, మాజీ ఏఎంసి చైర్మన్ అద్దంకి ముక్తేశ్వరరావు, కేతా శ్రీనివాస్, మేడపాటి సూర్యనారాయణ రెడ్డి, మండ రాజారెడ్డి, కోసూరి వాసు, కోనాల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే వేగుళ్ల

విశాలాంధ్ర - అనపర్తి : స్థానిక కెనాల్ రోడ్డులో గల ప్రసిద్ధ వెంకటేశ్వర స్వామిని కోనసీమ జిల్లా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు దర్శించుకుని మొక్కుబడి తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పండితులు ఎమ్మెల్యే జోగేశ్వరరావుకు వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేలకు టూమెన్ కమిటీ సభ్యుల అభినందనలు

విశాలాంధ్ర - కొవ్వూరు : ఎన్నికలలో అద్భుత విజయాన్ని అందుకున్న ఎమ్మెల్యేలను టూమెన్ కమిటీసభ్యులు అభినందించారు. కొవ్వూరు టీడీపీ దిసభ్య కమిటీ సభ్యులు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, నిడదవోలు ఎమ్మెల్యే కుం దుల దుర్గేష్‌ను కలిసి జొన్నలగడ్డ సుబ్బరాయుడు చౌదరి, కంఠమణి రామకృష్ణా రావు శుభాకాంక్షలు తెలిపారు. రాజమహేంద్రవరంలో వారి నివాసాలలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఫోటో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే నల్లమిల్లికి ప్రముఖుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర - అనపర్తి : ప్రధాని నరేంద్రమోడీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనదానికి ఢిల్లీ వెళ్లిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని పలు వురు ప్రముఖులు కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఆదివారం ఉత్తరా ఖండ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ బసవ పురు షోత్తం, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ జాయింట్ డైరెక్టర్ రామ్ గోపాల్ రెడ్డి (న్యూఢిల్లీ), మధ్యప్రదేశ్ స్టేట్ బీజేపీ వైస్ ప్రెసిడెంట్ శివమ్ తివారి, సతీష్ గౌడ్ బీజేపి సీనియర్ లీడర్ ప్రసాద్ శర్మ ఇటీవల కూటమి బీజేపి ఎమ్మెల్యేగా ఎన్నికైన నేను నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్టు పార్టీ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

కేంద్రమంత్రులకు సత్యానందరావు అభినందనలు

విశాలాంధ్ర - కొత్తపేట : మన రాష్ట్రం నుండి కేంద్ర కేంద్ర కేబినెట్‌లోకి ఎన్నికైన మంత్రులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందనలు తెలిపారు. శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌లకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

రామోజీకి జర్మలిస్టుల శ్రద్ధాంజలి

విశాలాంధ్ర - అమలాపురం : దివంగత మీడియా దిగ్గజం రామోజీ రావుకు అమలాపురం జర్నలిస్టులు శ్రద్ధాంజలి ఘటించారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ భవన్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రామోజీరావు చిత్రపటానికి పుష్ప మాలవేసి నివాళులు అర్పించారు. సీనియర్ పాత్రికేయులు ఎంఎస్‌వి ప్రసాద్ (బాబి), కొండేపూడి సత్యనారాయణ, టీకె విశ్వనాథ్, ఎ భగత్ సింగ్, కొర్లపాటి ప్రదీప్‌కుమార్, చెరుకూరి స్వామి నాయుడు, చొల్లంగి శేఖర్‌బాబు, కాకిలేటి సూరిబాబు, ప్రకాష్, మామిళ్లపల్లి రాహుల్, మురళి, ఎండి బషీర్, ఎం వెంకటేష్, హుస్సేన్ రాజా, నాని, దొమ్మేటి వెంకట్, కాకిలేటి శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు కృషి

జిల్లా పరిషత్ చైర్మన్ టీడీపీ సీనియర్ లీడర్ బాపిరాజు

విశాలాంధ్ర - గోపాలపురం : సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కృషి చేస్తుందని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ తెదేపా సీనియర్ లీడర్ ముళ్ళపడి బాపిరాజు తెలిపారు. ఆదివారం మండలంలోని పెద్దాపురం గ్రామంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు కొర్లపాటి అన్నవరం ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా తెదేపా నాయకుల ఆత్మీయ సమావేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ముల్లపూడి బాపిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలనకు చరమగీతం పాడడంలో రాష్ట్ర ప్రజలు చూపిన చొరవ గొప్పదని కొనియాడారు. ఎన్డీఏ కూటమి ద్వారా రాష్ట్రంలోనూ అటు కేంద్రములోనూ తనదైన శైలిలో నిధులు సేకరించి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతారని తెలిపారు. వైకాపాకు ఓట్లు వేసిన వారిని సైతం పక్షపాతం లేకుండా సంక్షేమము అభివృద్ధి విషయంలో ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడానికి ప్రధాన భూమిక వహించిన జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, తెదేపా నాయకులు తానంకి బాబి గంటా మధు కృష్ణ కొర్ల పాటి రాము గన్నిన మురళి, కొడవటి సూరిబాబు కొర్లపాటి మోహన్రావు, విల్లూరి రాంబాబు, పరిమి జగదీష్, కమతల శేఖర్, ప్రసాద్ యలమాటి సతీష్,నూతంగి దొరబాబు, రాఘవులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఊపందుకున్న పోలవరం పనులు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలో చీపురుపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో అచ్చియాపాలెం గ్రామ శివారులో గల పోలవరం ఎడమ కాలువ పనులు సూర్య కన్స్ట్రక్షన్ మేనేజ్మెంట్ వారిచే గత కొన్ని రోజులుగా పెద్ద పెద్ద జెసీబిలతో జోరుగా సాగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలలో కూటమి అఖండ మెజారిటీతో విజయం సాధించగా పోలవరం ప్రాజెక్టు పనులు ఉపందుకోవడం పై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏదీ ఏమైనా ప్రజలు ఇచ్చిన తీర్పుకు ప్రజలకు ఉపయోగకరమైన పనులను కూటమి ప్రభుత్వం చేపట్టాలని ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వంలో టీడీపీకి రెండు కీలక మంత్రులు రావడంతో అటు అమరావతి ఇటు పోలవరం పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావుకి నివాళులు

విశాలాంధ్ర - మామిడకుదురు : ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీ రావు మృతి తీరని లోటని పలువురు వక్తలు పేర్కొన్నారు. మామిడి కుదురు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రామోజీరావుకి నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగువారి హృదయాల్లో సుస్థిర స్థానాన్ని కలిగి ప్రజా శ్రేయస్సుకు పరితపించిన మహోన్నత వ్యక్తి రామోజీరావు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సత్య దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ అమీర్ హసన్, కోశాధికారి ఏడిద బాలకృష్ణారావు, జాయింట్ సెక్రటరీ గుబ్బల హరిబాబు, సభ్యులు కడియం త్రినాథ స్వామి, తోరం సత్య నారాయణ, ఏడిద లోకేష్, స్థానికులు నయినాల సత్యమూర్తి పాల్గొన్నారు.

బిక్కిన మృతికి చంద్రబాబు సంతాపం

విశాలాంధ్ర - రాజోలు : పేదల వైద్యుడుగా పేరుగాంచిన మామిడికుదురు మండలం పెదపట్నం గ్రామానికి చెందిన డాక్టర్ బిక్కిన వీరాస్వామి మృతికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. సంతాప పత్రాన్ని మంగళగిరి పార్టీ కార్యాలయం నుండి బిక్కిన కుటుంబ సభ్యులకు పంపారు. బిక్కిన మృతి విచారకరమని, 50 ఏళ్ల పాటు వైద్యునిగా, 14 సంవత్సరాల పాటు తాటిపాక గ్రామ సర్పంచ్‌గా విశేష సేవలందించారని, 2014-2019 మధ్య కాలంలో టిడిపి హయాంలో వైద్య విధాన పరిషత్ సభ్యునిగా సమర్థవంతంగా పని చేశారని ఆయన సేవలను కొనియాడారు. వీరాస్వామి స్వామి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మంత్రి పదవి రేసులో ఆనందరావు

విశాలాంధ్ర - అమలాపురం : ఈ నెల 12న కొలువుదీరనున్న చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో అమలాపురం సీనియర్ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుకు దళిత కోటాలో స్థానం లభించే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కోనసీమలో అధిక జనాభా కలిగిన దళిత వర్గాలకు స్వతంత్రానంతరం నుండి దళిత వర్గాలకు చెందిన సీనియర్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వటం ఆనవాయితీగా వస్తోంది. గడిచిన జగన్ ప్రభుత్వంలో సైతం అమలాపురం ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇచ్చారు. మంచి వాగ్ధాటి సమస్యలపై మంచి అవగాహన ఉన్న ఆనందరావుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్, యనమల రామకృష్ణుడుతో నేరుగా సంబంధాలున్న ఆనందరావు 2019లో ఓడిపోయినప్పటి నుండి జగన్ ప్రభుత్వంపై నిత్యం విరుచుకుపడ్డారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేసిన ఆనందరావు వైసీపీ ప్రభుత్వం అప్పటి మంత్రి పినిపే విశ్వరూప్ చేసిన ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూనే తెలుగుదేశం కార్యకర్తలకు అండగా నిలిచారు. ఒంటి చేత్తో పోరాటం చేసి భారీ మెజారిటీతో గెలిచారు. దళిత వర్గాల్లో మంచి పట్టున్న ఆనందరావు మంత్రి వర్గంలోకి తీసుకుంటే శాసనసభలో ప్రతిపక్షాన్ని కట్టడి చేసే వాగ్ధాటి ఉన్న దళిత ఎమ్మెల్యే ఆనందరావుని మంత్రి వర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - రాజోలు : కె గంగవరం మండలం ఎర్రపోతవరం లాకుల వద్ద భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపర్చిన దోషులను వెంటనే అరెస్ట్ చేయ్యాలని దళిత చైతన్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం రాజోలు మండలం రాజోలు అంబేద్కర్ సామాజిక భవనం ఆవరణలో దళిత చైతన్య వేదిక నాయకుల సమావేశం దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రాజకీయ పార్టీల ముసుకులో అంబేద్కర్ విగ్రహాలను అవమాన పరుస్తుంటే దళిత సమాజం చూస్తూ ఊరుకోవడం జరగదన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహన్ని అవమాన పరచిన సంఘటనలో పోలీస్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి లోతుగా దర్యాప్తు చేపట్టి దోషులను వెంటనే అరెస్ట్ చేయ్యాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు స్పందించాలని, పోలీస్ అధికారులు పట్టిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర నాయకులు దీపాటి శివప్రసాద్, దళిత చైతన్య వేదిక నాయకులు బత్తుల జనార్ధనారావు, చిలకపాటి శ్రీధర్, చుట్టుగుళ్ళ సత్యనారాయణ, మందపాటి మధు, కాకర విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

రామోజీ సేవలు ఎనలేనివి : ఎమ్మెల్యే దాట్ల

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్లరేవు జర్నలిస్టు దిగ్గజం రామోజీరావుకి తాళ్లరేవు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో సంతాప సభ ఆదివారం నిర్వహించారు. తాళ్లరేవు జర్నలిస్టు దిగ్గజం రామోజీరావుకి ఘన నివాళులర్పించారు. క్లబ్ అధ్యక్షులు గుత్తుల మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ముమ్మిడివరం నూతన శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాయుడు సునీత, ఏఎంసి చైర్మన్ శివన్నారాయణ, నాయకులు గంగ సూర్యనారాయణ, ధూళిపూడి బాబి, రాయుడు గంగాధర్, లక్ష్మణరావు, వెంకటేశ్వరరావు, వీరబాబు, వెంకటేశ్వరరావు, సూరిబాబు, శ్రీనివాస్, సత్తిబాబు, రామలక్ష్మి, ఈశ్వర రావు, త్రిమూర్తులు, రాజబాబు, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

ఇకనైనా అక్రమ మైనింగ్ ఆగేనా...!

- బాంబ్‌పేళ్లులకు భయభ్రాంతులవుతున్న గ్రామస్థులు
- దుమ్ముధూళితో సారం కోల్పోతున్న చుట్టుపక్కల పొలాలు

విశాలాంధ్ర - సీతానగరం: ఇప్పుడు అయినా అక్రమ మైనింగ్ ఆగేనా?. మండలంలో నాగంపల్లి, చీపురుపల్లి పంచాయితీల పరిధిలో గత కొంత కాలంగా యదేచ్ఛగా అందమైన ప్రకృతి ఆధారాలు అయినా కొండలో పరిమితులకు మించి అక్రమ మైనింగ్ జరుగుతుంది అని ప్రజలు ఆరోపిస్తున్నారు. చీపురుపల్లి పంచాయితీ పరిధిలో అచ్చియపాలెం గ్రామంలో మైనింగ్ మాఫియా జరుపుతున్న బాంబ్ పేళ్లులకు గ్రామ వాసులు భయభ్రాంతులకు లోనవుతూ ఇంటిలో అటక పై ఉన్న సామానులు సైతం ఆ శబ్దాలకు క్రింద పడిపోతున్నాయి. అలాగే కొని ఇళ్ల బీటలు వారుతున్నాయని ప్రజలు తమ ఆవేదనను అనేక మార్లు వ్యక్తం చేశారు. అలాగే ఈ మైనింగ్ వల్ల చుట్టూ పక్కల పంట పొలాలు కూడా దుమ్ము ధూళి వల్ల సారం కొల్పుతున్నాయి అని రైతులు వాపోతున్నారు. దీనిపై నూతన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ అక్రమ మైనింగ్ పై దాడులు నిర్వహించి పరిమితులు ఏర్పాటు చేసి ప్రకృతిని కాపాడాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు. అలాగే ఇప్పటి వరకూ అనుమతులు లేకుండా మైనింగ్ జరిపిన క్వారీల పై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో కీర్తన్ ప్రతిభ

విశాలాంధ్ర - అనపర్తి : విడుదలైన జేఈఈ అడ్వాన్స్- 2024 ఫలితాల్లో స్థానిక ఎంఎస్ఆర్ ఐఐటీ అండ్ నీట్ అకాడమీ విద్యార్థి కె.కీర్తన్ కుమార్ 3,837 ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపల్ తాడి సతీష్ రెడ్డి ఆదివారం తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించడం హర్షించదగ్గ విషయమని విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణ రెడ్డి అన్నారు. విద్యార్థి కీర్తన్ కుమార్ ని సత్యభామ స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవి లత, శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్స్ ఎన్.నవీన్, టి.రామభద్రారెడ్డి, ఐఐటి అండ్ నీట్ ఇంచార్జ్ శివయ్య అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామ సమీపంలో ఆదివారం అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని విజిలెన్స్, పౌరసరఫరాల శాఖ, రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తమకు విశ్వసనీయంగా అందిన సమాచారం ప్రకారం తనిఖీలు నిర్వహించగా ఏపీ 24 వి 0544 నెంబర్ గల అశోక్ లైలాండ్ లారీలో 480 బస్తాల్లో 23,500 కేజీల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించామని రాజమహేంద్రవరం రీజినల్ విజిలెన్స్ ఎస్పి కెవిఎస్‌వి సుబ్బారెడ్డి ఐపీఎస్ తెలిపారు. ఈ బియ్యాన్ని కాకినాడ జిల్లా జగన్నాధపురంకు చెందిన ఎస్ నరసింహమూర్తి అనే వ్యక్తి భీమవరం జిల్లా పాలకోడేరు మండలం శృంగవృక్షం నుంచి కాకినాడకు చెందిన లవన్ ఇంటర్నేషనల్‌కు రవాణా చేస్తున్నట్లు తెలిపారు. పట్టుబడిన రేషన్ బియ్యం విలువ సుమారు రూ.18,69,250 లు ఉంటుందన్నారు. వాహనాన్ని బియ్యాన్ని సీజ్ చేసి 6 (ఏ) క్రింద కేసు నమోదు చేసి సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదుకు ఆలమూరు పోలీస్ స్టేషన్‌కు సిఫార్సు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు జగన్నాథరెడ్డి, వలి, కిషోర్, సిఎస్డిటి ఆలీషా, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో తిరుమల ప్రభంజనం

విశాలాంధ్ర - రాజ మహేంద్రవరం : కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో రాజమహేంద్రవరంలోని తమ తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యా ర్థులు 385 మంది ర్యాంకులు సాధించారని తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలియజేశారు. వివిధ కేటగిరీలలో జాతీయ స్థాయిలో తమ విద్యార్థులు జి.ఎస్. వెంకట దుర్గ సాయి 53వ ర్యాంకు, కె. సాకేత్ ప్రణవ్ 92వ ర్యాంకు, జి సత్య నారాయణ 114వ ర్యాంకు, బి. హేమంత్ 123వ ర్యాంకు, ఎన్. నిశాంత్ 126వ ర్యాంకు, ఆర్. పవిత్ర 129వ ర్యాంకు, యమ్. వినేష్ కుమార్ 133వ ర్యాంకు, యమ్. జి. వెంకట మహేష్ 136వ ర్యాంకు, యమ్. చరణ్ శ్రీ తేజ 157వ ర్యాంకు, ఎన్. హార్దిక్ 217వ ర్యాంకు, జి. చంద్ర ప్రకాష్ 225వ ర్యాంకు, యమ్. మణికంఠ 235వ ర్యాంకు, టి. ఆదిత్య 236వ ర్యాంకు, సిహెచ్. ధనుంజయ 276వ ర్యాంకు, పి. సాయి అమృత్ 291వ ర్యాంకు సాధించడంతో పాటుగా 342, 352, 372, 391, 407, 424, 427, 440, 476..... ర్యాంకులు సాధించారని, 1000 లోపు 49 మంది, 3000 లోపు 163 మంది, 5000 లోపు 256 మంది, 10000 లోపు 334 మంది ర్యాంకులు సాధించారని, 180 మంది పైన విద్యార్థులు ఐఐటీలో సీట్లు సాధించ గలరని ఆయన తెలియజేశారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ జి. సతీష్ బాబు, ప్రిన్సిపల్ వి. శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

బంగారం చోరీ

విశాలాంధ్ర - కాట్రేనికోన : పోలీస్ స్టేషన్ చెంతనే చోరీ జరిగిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కాట్రేనికోన పోలీస్ స్టేషన్‌కు 100 అడుగుల దూరంలో ఉన్న కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు దాబా ఇంటిలో ఈనెల ఒకటవ తేదీ శనివారం రాత్రి దొంగలు పడి బంగారు ఉంగరాలు, బంగారు లక్ష్మీదేవి బిళ్ళలు తదితర బంగారు వస్తువులను, 5000 నగదును దొంగలు దోచుకున్నారు. బంగారు విలువ 95000 ఉంటుందని భావిస్తున్నారు. ఇంటి వెనుకవైపున ఉన్న తలుపుకు వేసి ఉన్న తాళం కప్పను కోసి దొంగలు ఇంటిలోకి చొరపడ్డారు. ఇంటి యజమాని, సభ్యులు హైదరాబాద్ వెళ్లిన సమయంలో ఈ దొంగతనం జరిగింది. చోరీ సంఘటనపై హైదరాబాద్ నుంచి వచ్చిన ఇంటి యజమాని వెంకటేశ్వరరావు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇంతవరకు దొంగలు ఆచూకీ తెలియలేదు. పోలీస్ స్టేషన్ పక్కనే దొంగతనం జరగడం పట్ల స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో రాత్రి వేళ గస్తీలు పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

టీడీపీ నాయకులకు యూటీఎఫ్ సన్మానం



విశాలాంధ్ర - ఆలమూరు : కొత్తపేట నియోజకవర్గ కూటమి అభ్యర్థి బండారు సత్యా నందరావు విజయానికి విశేష కృషి భారీ మెజార్టీని అందించి ఘన విజయానికి కారకులైన ఆలమూరు తెలుగుదేశం నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు, ఈదల సత్తిబాబు, వంటిపల్లి సతీష్, రామానుజుల శేషయ్య, ఈదల నల్లబాబు, కడియాల శ్రీను, ఈదల రాంబాబులను ఆలమూరు మండల ఉపాధ్యాయుల సంఘం (యుటిఎఫ్) సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలకు వారి వృత్తిపరంగా ఉపయోగపడే ఉపా ధ్యాయ డైరీని నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఇంతటి ఘనవిజయాన్ని అందించిన ప్రభుత్వ ఉద్యోగులకు, నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, ఆడపడుచులకు, పేరుపేరునా ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విద్యారంగ బలోపేతానికి కొత్త ప్రభుత్వం సహకరించాలి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి నూతన విద్యాసంస్కరణలు అమలు చేయడం ద్వారా కొలువుదీరనున్న రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కాకినాడ జిల్లా జిల్లా శాఖ ఏకగ్రీవంగా విజ్ఞప్తి చేసినట్లు ఆ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోర్త శ్రీనివాస్, కసుమంచి కాశీ విశ్వనాథ్ తెలిపారు. కాకినాడ ఎస్టీయు భవన్‌లో ఆదివారం జిల్లా శాఖ ద్వితీయ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మోర్త శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యారంగంలో నూతన సంస్కరణలు చేపట్టాలన్నారు. తెలుగు రాష్ట్రంలో తెలుగు, ఆంగ్ల భాషల్లో బోధన సమాంతరంగా కొనసాగించాలి. 12వ పిఆర్‌సి అమలకు ముందు, ఐఆర్ 30% ప్రకటించాలన్నారు. ఈ సందర్భంగా కుసుమంచి కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ 117వ జీవోను వెంటనే రద్దుచేసి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను కొనసాగించాలన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు & మున్సిపల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. గత డిఏ, పిఆర్‌సి బకాయిలు, పిఎఫ్, ఏపీజి ఎల్ఐ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, నాడు నేడు, వివిధ యాప్‌ల అప్లోడ్ నుండి టీచర్లకు విముక్తి కల్పించాలన్నారు. ఎస్టియు 78వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్టియు వ్యవస్థాపకులు ముగ్దుం మొయినుద్దీన్ మరియు ఈనాడు సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావుకు ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్రానికి పూర్వమే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన సమరంలో బానిస సంకెళ్లను బద్దలుకొట్టి 17 మే 1946న ఆవిర్భవించి, జూన్ 9, 1947వ సంవత్సరం నుండి అధికారిక గుర్తింపు పొందిన తొలి ఉపాధ్యాయ సంఘం రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టియుఎపి). 1963 నుండి ఏపీ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో వ్యవస్థాపక శాశ్వత సభ్య సంఘం ఎస్టియు గత 77 సంవత్సరాలుగా నిరంతరం ఉద్యమ స్ఫూర్తితో ప్రగతి పథంలో పయనిస్తూ నేడు 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎస్టియు భవన్, కాకినాడ నందు నందు ఘనంగా నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా ఎస్టియు సీనియర్ నాయకులు పి సుబ్బరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయుల అనేక సమస్యల పరిష్కారంలోను మరియు ఉపాధ్యాయులకు వివిధ సౌకర్యాలు కల్పించడంలోనూ ప్రభుత్వంతో పోరాడి సాధించటంలో విశేష కృషి చేయడమైనదిని, పోరాటాలకు త్యాగాలకు పుట్టినిల్లు ఎస్టియు అని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నిరంతరం శ్రమిస్తూ ముందుంటుందని అన్నారు. ఎస్టియు సీనియర్ నాయకులు ఎస్ఎం జానీ మాట్లాడుతూ సంఘం ఉద్యమ నేతలు కీర్తిశేషులు మగ్దుం మొహిద్దిన్, పీవీ రాఘవాచారి, వీణా విజయరామరాజు, పి శ్రీరామమూర్తి తదితరుల త్యాగం మరువలేనిదని కొనియాడటమైనది. క్రమ శిక్షణ కలిగిన కార్యకర్తలుగా పనిచేస్తూ సంఘ పురోభివృద్ధికి పాటుబడాలని కోరడమైనది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి యు శ్రీను, ఆర్థిక కార్యదర్శి శేశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర, జిల్లా మండల నాయకులు పి సుబ్బరాజు ఎస్ఎం జానీ, టి సంపత్ కుమార్, జెకె శేఖర్, నీలం అర్జున్ కుమార్, రామ్ తేజ, డివిఎస్ రాజు, ఎన్ఎస్ఎస్ వెంకటేశ్వరరావు, పాము శ్రీనివాసరావు, పి రామకృష్ణ, రామ రాఘవ, సత్యమూర్తి, ఆదినారాయణమూర్తి, లోవరాజు రాజు, వెంకట్, దడాల సుబ్బారావు, డి కిరణ్మయి, అశ్విని మణిమాల, రాజేశ్వరి, శారద, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎమ్మెల్యేను కలిసిన పట్టణవాసులు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు బొదిరెడ్డి గోపాల కృష్ణ, మూది నారాయణస్వామి ఆధ్వర్యంలో నగర పంచాయతీ పరిధిలో గల 20 వార్డుల నుండి టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి పలువురు ప్రత్తిపాడు నియోజకవర్గ నూతన శాసనసభ్యులు వరపుల సత్యప్రభ రాజాను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు సత్యప్రభ మాట్లాడుతూ ఈ విజయం రాజా అభిమానులకే అంకితమని అన్నారు. వరుపుల రాజా చేసిన ఎనలేని సేవలను గుర్తించి ఆయనను స్మరించుకుంటూ నియోజవర్గంలో అఖండ మెజార్టీతో తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాయుడు చిన్న, పెంద్ర శ్రీను, యండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కార్మిక సోదరులు, తోట్టి రిక్షా యూనియన్ సభ్యులు, మార్కెట్ జట్ యూనియన్ సభ్యులు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

మురళీకృష్ణ రైస్‌మిల్ స్టాఫ్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ఆలమూరు : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి, కొత్తపేట నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు సంచలన విజయం సాధించిన సందర్భంగా పెదపళ్ళ మురళీకృష్ణ రైస్ మిల్ స్టాఫ్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆలమూరులోని పాపారావు నివాసం నుంచి బాణాసంచి కాల్చుతూ పెద్దపళ్ళ మురళీకృష్ణ రైస్ మిల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మురళీకృష్ణ స్టాఫ్ పాపారావును పూలమాలలతో పుష్పగుచ్ఛాలతో ముంచేత్తారు. ఈ సందర్భంగా స్టాఫ్ ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంతటి ఘనవిజయాన్ని అందించిన నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, మురళీకృష్ణ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు, ఆలమూరు ఆడపడుచులకు, పేరుపేరునా పాపారావు కృతజ్ఞతలు తెలియజేశారు.

గొప్ప పరిపాలనాధక్షులు నరేంద్ర మోడీ

బీజేపీ సంమ్యతక్ మంచ్ జాతీయ అధ్యక్షులు పి చిన్న సుబ్బారావు

విశాలాంధ్ర - కాకినాడ : గొప్ప పరిపాలనాధక్షులు నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతమైన భారతీయత, దేశభక్తితో పాటు చిత్తశుద్ధితో సుపరిపాలన అందిస్తున్న పరిపాలన అధ్యక్షుడు నరేంద్ర మోడీ అని భాజపా సంమ్యతక్ మంచ్ జాతీయ అధ్యక్షులు పి చిన్న సుబ్బారావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సంద ర్భాన్ని పురస్కరించుకుని మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ వ్యక్తి త్వం, నాయకత్వం శక్తివంతమైందని అన్నారు. అంతర్జాతీయంగా నరేంద్ర మోడీ హయాంలో భారత దేశం ఆర్జించిన ఖ్యాతి, పేరు ప్రతిష్టలను గుర్తించి దేశ ప్రజలు మూడోసారి ప్రధానిగా మోడీకి బాధ్యతలు అప్పగిం చారని చిన్న సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచ్ జాతీయ కార్యదర్శి పెండం శ్రీదేవి, అడబాల రత్నప్రసాద్, సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు, రాజా, పోతుల సూరిబాబు పాల్గొన్నారు.

అన్నదాన ట్రస్ట్‌కి బియ్యం వితరణ

విశాలాంధ్ర - ఐ పోలవరం : మురమళ్ల శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్‌కి ముమ్మిడివరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కొండయ్య దంపతులు కొన్ని కిరాణా వస్తువులు ఆదివారం అందజేశారు. వారి వివాహ దినోత్సవం సందర్భంగా స్వామి వారికి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం వేద ఆశీర్వచనం తీసుకొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన ట్రస్ట్‌కి వంద కేజీలు బియ్యం, పప్పులు, పెరుగు ఆలయ సిబ్బందికి అందజేశారు. ప్రతి రోజు శ్రీ స్వామి వారి ఆలయంలో కల్యాణ భక్తులకు అన్నదానం జరుగుతుంది. వీటిని నిత్యాన్నదానంలో వినియోగించనున్నారు. దాతను ఆలయ కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీ నారాయణ, పలువురు అభినందించారు.

పెదపూడిలో బీజేపీ సంబరాలు

విశాలాంధ్ర - పెదపూడి : మండల కేంద్రమైన పెదపూడిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు నిర్వహించారు. నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి హరినాథరెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ప్రధాని మోడీ పాలనలో భారత దేశ ఖ్యాతి విశ్వా వ్యాప్తమైందాన్నారు. కార్యక్రమంలో నాయకులు ఛత్రపతి శివాజీ, టీడీపీ నాయకులు పుట్ట గంగాధర్ చౌదరి, ఆరుమిల్లి అమ్మన్ చౌదరి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : కొమరగిరి గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-మిలీనియం బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు, 24 సంవత్సరాల క్రితం తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువుల అడ్రస్సులు సేక రించి ఒకేవేదికపై వారిని ఏకం చేసి వారికి స్వాగతం పలి కారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకరి నొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యో గాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరు వేసుకుంటూ తాము చదువుకున్న పాఠశాల తీపి కబుర్లు, తమ అను బంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు. పూర్వ విద్యార్థులు అధ్యపకులకు శాలువాలతో, పూలమా లలతో ఘనంగా సన్మానించారు. 24సంవత్సరాల తర్వాత వివిధ ప్రాం తాల్లో స్థిర పడ్డటువంటి మిత్రులందరికీ ఒక దగ్గరికి చేర్చటువంటి ప్రయత్నం చేసిన పూర్వ విద్యార్థులు కాదులూరి సుబ్బలక్ష్మి, కృష్ణవేణి, ప్రకాష్ రెడ్డి, రమణ, అధ్యాపకులతో పాటు పూర్వ విద్యార్థులు శాలు వాతో సన్మానించి అభినం దించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ పాఠశాల అధ్యాపకులను శ్రీదేవి, తిరుమలరావు, గోపాలరావు, గౌరి, శేషగిరిరావు, గురువులను గత 24 సంవత్సరాల క్రితం పదవ తరగతి విద్యను బోధించిన తమను గుర్తు పెట్టుకుని ఆప్యాయంగా ఆహ్వానిం చడం గొప్ప విషయమని అన్నారు. వారి వద్ద క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వ ప్రైవేటు ఇతర బిజినెస్ రంగాలలో స్థిరపడి ఉన్నందున మాకు చాలా ఆనందదాయకముగా ఉన్నదని తెలిపారు

ఫలించిన సారధి "స్వయంకృషి"

దేశిరెడ్డి దూకుడుకి బ్రేకులు...,..

విశాలాంధ్ర - చాట్రాయి : అపారమైన రాజకీయ అనుభవజ్ఞుడైన బలహీన వర్గాలకు చెందిన కొలుసు పార్థసారథి "స్వయం కృషి "ఫలించిందని వైసిపి కంచుకోటలను బద్దలుకొట్టి సరికొత్త చరిత్రను సృష్టించారని పలువురు కొనియాడుతున్నారు. ఏలూరు జిల్లాలోని నూజివీడు నియోజకవర్గంలో జనాభాలో బలహీన వర్గాలలో యాదవ సామాజిక తరగతి అత్యధికంగా వుండటంతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గడచిన రెండుసార్లుగా కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన ముద్రబోయిన వెంకటేశ్వరరావుకు జనాభా ప్రాతిపదికన సీటు కేటాయించగా రెండుసార్లు కూడా ఓటమి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పార్టీని సమన్వయం చేయడంలో ఆయన విఫలమయ్యారు. సోషల్ మీడియా విభాగంలో ముద్రబోయిన అనుచరులు పార్టీ లో మరో ముఖ్య నాయకుడిపై పై విచక్షణారహితంగా పోస్టు ట్రోల్ చేయడం వల్ల ఏర్పడిన వివాదం చిలికి చిలికి గాలి వానగా మారడంతో వైసిపి లో పెనమలూరు శాసనసభ్యుడిగా వున్న సారది మాజీ మంత్రిగా అనుభవజ్ఞుడైన నాయకుడిగా వుండటంతో యాదవ సామాజిక తరగతికి చెందిన పార్థసారథికి నూజివీడు కేటాయించిన విషయం తెలిసినదే. కేవలం ఎన్నికలకు ముందు అతికొద్ది నెలలు ముందు నియోజకవర్గంలో కాలుమోపిన సారధి తాను మంత్రిగా పనిచేసిన కాలంలో ఉన్న పాత పని చేస్తూ అందరిని స్వయంగా ఫోన్లు చేసి రహస్యంగా కలుసుకొని చాపకింద నీరులా విస్తరించారని పలువురు అంటున్నారు. గత కొన్ని దశాబ్దాల నుండి కాంగ్రెస్ పార్టీకి ఆ తరువాత వైయస్సార్ పార్టీకి కంచుకోట లాంటి చాట్రాయి మండలాన్ని బద్దలు కొట్టారని పలువురు అంటున్నారు. ముఖ్యంగా చాట్రాయి మండలంలోని 18 గ్రామాలలో వైసీపీలో ఉన్న సీనియర్ నాయకుడు దేశి రెడ్డి రాఘవరెడ్డి ఏక నాయకత్వంగా సుమారు 50 ఏళ్లుగా పని చేస్తున్న చరిత్ర ఉంది. దేశి రెడ్డి రాఘవరెడ్డి మాటే వేద వాక్కుగా నడిచే మూడు గ్రామాలైన బూరు గూడెం పోతనపల్లి పర్వతాపురం గ్రామాలలో సారథి తన ముద్రలు వేయడం ఒక చరిత్రని చెప్పక తప్పదు. సుదీర్ఘ కాలంగా పంచాయతీ ఎన్నికలలో కూడా తెలుగుదేశం పార్టీ నుంచి నామమాత్రమైన పోటీ లేని పరిస్థితి అభ్యర్థులను నిలబెట్టలేని పరిస్థితి వున్న మాట నగ్నసత్యం .2004 సాధారణ ఎన్నికలలో పోతనపల్లి లో పోలింగ్ బూత్ వద్ద తుపాకీ కాల్పులు జరిగిన సందర్భంలో కూడా రాని మార్పు ప్రస్తుత ఎన్నికల్లో రావడం కేవలం సారధి యొక్క వ్యక్తిగతమైనటువంటి వ్యూహమే కారణమని పలువురంటున్నారు. ఒక మాజీ మంత్రి హోదాలో ఉండి ముక్కూ ముఖం తెలియని మనుషులకు వారు ఎంత చిన్న కార్యకర్తలైనా పెద్ద కార్యకర్తలైనా వైసీపీలో ఉన్న అసంతృప్తి వాదులను అనేక మందిని పరోక్షంగా తన వైపుకు తిప్పుకోగలిగారని పలువురు అంటున్నారు. ఆ మూడు గ్రామాలలో దేశి రెడ్డి దూకుడు నిలవరించి వైసిపి మెజారిటీని గణనీయంగా నిలవరించారు. గతం కన్నా తెలుగుదేశం పార్టీ మూడు గ్రామాల మీద కొత్తగా 550 పైగా ఓట్లను సాధించగలిగింది. పోతనపల్లి పోలింగ్ బూత్ లో వైసీపీ నుంచి బయటకు వచ్చిన సామాన్య దళిత కార్యకర్త తుమ్మలపల్లి సుధాకర్ రాఘవరెడ్డిని ఎదిరించి మాట్లాడటం ఒక చరిత్ర అని చెప్పాలి. వైసీపీ మెజారిటీ నాలుగు గ్రామాలకే పరిమితమైంది. పద్నాలుగు గ్రామాలలో కూడా ఓట్లు దగ్గర నుండి రెండు ఓట్లు దగ్గర నుంచి అత్యధికంగా మండల కేంద్రమయిన చాట్రాయిలో 383 ఓట్లు సాధించారు. ఈ విధంగా మండలంలో వైసీపీ పై 1127 ఓట్లు ఆధిక్యతను సంపాదించి చాట్రాయి మండలం పై సారధి ముద్ర వేశారు. ముఠా కుమ్ములాటలతో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను కేవలం వారి గ్రామాలకే పరిమితం చేశారు. ఎంత పెద్ద నాయకులైనా సరే సారధి గీసిన గీటు మీదే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. సర్వాంతర్య మీ గా సారధి గా వ్యవహరించారు. ఎన్నికళ్ళ వేళ్ళ మండల పార్టీ అధ్యక్షురాలుగా మరోసారి బాధ్యత తీసుకున్న దివంగత నేత బొట్టు విజయ్ చౌదరి సతీమణి బొట్టు వరలక్ష్మి రాత్రింబవళ్లు సారధి సభలకు హాజరై తన వంతు సహకారాన్ని అందించారు. పార్టీ విజయం కోసం గ్రామస్థాయి కార్యకర్తల దగ్గర నుండి పెద్ద నాయకులు వరకు ముఠాలు లేకుండా పని చేయించిన ఘనత సారధి కే దక్కింది. ప్రతి ఒక్కరికి నేనున్నానంటూ విశ్వాసం కల్పించారు. మీకు ఏ అవసరం వచ్చినా స్వయంగా వచ్చి అర్ధ రాత్రి వేళైనా నా తలుపు తట్టవచ్చని భరోసా ఇచ్చారు. పెద్ద పాలేరు లో పనిచేస్తానని నమ్మించి విజయం సాధించారని పలువురు అంటున్నారు.

వైసీపీ పరాజయంతో కుదేలైన నాయకులు, కార్యకర్తలు

- దిక్కు తోచని పరిస్థితుల్లో వైసీపీపార్టీ
- ఊర్లు వదిలిపోతున్న నాయకులు
- ఇళ్ల నుంచి బయటకు రాలేక మరికొందరు
- కిందిస్థాయి క్యాడర్ అంతా అయోమయం

విశాలాంధ్ర - లింగపాలెం : వైసీపీ ఘోర పరాజయంతో ఈ పార్టీ నాయకులు కోలుకోలేకపోతున్నారు. భారీ మొత్తంలో బెట్టింగులు కాసి కుదేలయ్యారు. రాజకీయ చైతన్యం కలిగిన చింతలపూడి నియోజక వర్గంలో వైసీపీ పరాజయం చెందటంతో ఈపార్టీ అభిమానులు, కార్య కర్తలు, నాయకులు అయోమయంలో ఉన్నారు.ఈపార్టీలో ఉంటే తమ పరిస్థితి ఏంటి అనే ప్రశ్నతో తల మునకలు అవుతున్నారు. రాష్ట్రవ్యా ప్తంగా పార్టీ ఘోర పరాజయాన్ని నియోజవర్గ నాయకులు జీర్ణించుకోలేక అయ్యోమయానికి గురవుతున్నారు. పార్టీ పరాజయం కావడంతో దీనిపై పందాలు కాసిన వారంతా కుదేలయ్యారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చి న కూటమి పార్టీ ఎన్నికలకు ముందే హెచ్చు పందాలు ఇస్తామంటూ కవ్వించటం జరిగింది. అయినప్పటికీ చాలామంది పందాలు కాసేందుకు సుముకత చూపలేదు. ఇటువంటి సమయంలో పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పోలింగ్ జరిగాక గెలుపు పై ధీమా వ్యక్తం చేయటంతో పెద్ద మొత్తంలో బెట్టింగులు కాసాం అని దీనివల్ల ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయామంటూ కుమిలిపోతున్నారు.

చింతలపూడి దెందులూరు, నూజివీడు, సరిహద్దు నియోజకవర్గాలు కావడంతో ఈమూడు నియోజక వర్గాలలో పెద్ద ఎత్తున బెట్టింగులు కాశారు. అనేకమంది నాయకులు పార్టీ పరాజయం చెందటంతో భూముల అమ్మి డబ్బులు ముట్ట చెబు తున్నారు. కొందరైతే నగలు తనఖా పెట్టి డబ్బు చెల్లిస్తున్నారు. రుణాలు తీసుకొని బెట్టింగులు కాశారు.తామంతా పార్టీ అధినాయకుడు తీరు వల్ల తీవ్రంగా నష్టపోయామని తమకు అండ, దిక్కు లేకుండా ఉందని ఆవే దన, ఆందోళన చెందుతున్నారు. తమకు జరిగిన నష్టం తీర్చలేనిదని దీనంతటికీ పార్టీ నాయకత్వమే కారణమంటూ ఆరోపిస్తున్నారు. తమను ఆదుకునేది ఎవరు అంటూ ప్రశ్నిస్తున్నారు. అనేకమంది నాయకులు గ్రామాలు వదిలి వేరే రాష్ట్రాలకు వెళ్ళిపోతున్నారు. నాయకులు ఊర్లు వదిలి వెళ్ళటం, మరి కొందరు నాయకులు ఇళ్ల నుంచి బయటకు రాక పోవడంతో పార్టీని నమ్ముకొన్న కింద స్థాయి క్యాడర్ భయాందోళనతో గడుపుతున్నారు. గ్రామాలలో అనేక సంఘటనలు జరుగుతున్నా వైసిపి నాయకులు అండగా నిలిచే పరిస్థితిలో కనిపించడం లేదని కిందిస్థాయి క్యాడర్ ఆందోళనతో ఉన్నారు.

ఎన్నికలలో ఒక పార్టీ గెలవడం మరో పార్టీ పరాజయం చెందటం సహజంగా జరుగుతుండే పరిణామాలే. ప్రస్తుతం ప్రశాంతతకు విరుద్ధంగా కొన్ని పరిణామాలు చోటు చేసుకో వటంపై ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ప్రశాంతమైన పరిస్థి తులను కల్పించేందుకు గ్రామాలలో ప్రజలు ప్రశాంతంగా ఉండేందుకు నాయకులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఎన్నికలలో డబ్బు పోగొట్టుకొని అండ పోగొట్టుకున్న తమ పరిస్థితి ఏంటని వైసీపీకి చెందినవారు ఈ పార్టీ అధిష్టానాన్ని ప్రశ్నిస్తున్నారు. వీరి ప్రశ్నకు పార్టీ అధిష్టానమే సమాధానం చెప్పాల్సి ఉందని విశ్లేషకులు అంటున్నారు.

మండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం....

విశాలాంధ్ర - మండవల్లి : మండవల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 సం.లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 34 ఏళ్ల తర్వాత ఒకచోట చేరిన అపూర్వ సంఘటన చోటుచేసుకుంది.ఆదివారం మండవల్లి హైస్కూల్లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఉత్సాహంగా జరిగింది. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆనాటి జ్ఞాపకాలను తలుచుకుంటూ ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకొని ఆప్యాయతగా పలకరించుకుంటూ, ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాల నుంచి ప్రస్తుతం తాము చేస్తున్న వృత్తి, వ్యాపార, ఉద్యోగ, ఉపాధి వివిధ రంగాలలో కొనసాగించటంపై ముచ్చటించుకున్నారు. కుటుబ యోగ క్షేమాలను పరస్పరం పంచుకున్నారు 34 ఏళ్ల తర్వాత ఒకచోట చేరటంతో ఒకరి కుటుంబాలను ఒకరు పరిచయం చేసుకున్నారు. అందరి చిరునామాలు సేకరించి కలుసుకోవటానికి కృషి చేసిన గోల్కొండ గోపి, బండి నాగేశ్వరరావు, ఎర్రబోతు శ్రీనివాసరావు, కాంద్రుచెల్లమ్మ, గుడివాడ రాజేశ్వరిలను సన్మానించి అభినందించారు. ఆనాటి గురువులు డ్రాయింగ్ టీచర్ ఎల్.ఎస్.భాస్కర రావు, హిందీ టీచర్ జానకిరామయ్య, తెలుగు టీచర్ ఏకే.మహాలక్ష్మి, ల్యాబ్ అసిస్టెంట్ అట్లూరి వెంకటేశ్వర రావులను సన్మానించారు. ఈ బ్యాచ్లో స్కూల్లో ఫస్ట్‌లో ఉన్న మేడేపల్లి వరదానం సైంటిస్ట్‌గా, సంతానం ఇంజనీర్‌గా చిరంజీవి రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో స్థిరపడగా పలువురు రెవెన్యూ, పోలీస్, లెక్చరర్లు, ఉపాధ్యాయులు, వ్యాపారులుగా ఉద్యోగస్తులకు పోటీగా బాగాసెటిల్ అయినట్లు పలువురు పేర్కొన్నారు. అప్పటి ఉపాధ్యాయులు ఫౌండేషన్ వల్లే బాగా స్థిరపడ్డామని, మా పిల్లలను కూడా చదివించుకోగలుగుతున్నామని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి గోట్రు ప్రకాశం వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

సద్గురు సాయినాథ 13వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి బస్టాండ్ సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ సద్గురు సాయినాథ స్వామి వారి ఆలయ 13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు.

ట్రాక్టర్ బోల్తా పడి ఒకరి మృతి

విశాలాంధ్ర-తిరువూరు: బీసీ హాస్టల్ సమీప ఎన్ఎస్‌పి కాలవ శివారులో ఆదివారం ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి కొమిరెడ్డిపల్లి గ్రామ శివారు గొల్లగూడెం గ్రామానికి చెందిన బట్టు శ్రీను మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. సంఘటనపై తిరువూరు ఎస్సై కేవీవీ సత్యనారాయణ దర్యాప్తు చేపట్టారు.

శ్రీ తిరుపతమ్మను దర్శించుకున్న జడ్జి

విశాలాంధ్ర - పెనుగంచి ప్రోలు : శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని ఉమ్మడి కృష్ణా జిల్లాల జడ్జి సారిక అరుణ, జగ్గయ్యపేట జూనియర్ సివిల్ జడ్జ్ కే శ్రావణి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం అమ్మవారి స్వామివారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

స్వామి వారిని దర్శించుకున్న మండలి కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కుటుంబ సమేతంగా ద్వారకా తిరుమల పుణ్యక్షేత్రం లోని వెంక టేశ్వర స్వామి వారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం స్వామి వారిని దర్శించుకోగా మండలి కుటుంబ సభ్యులను దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు వేద పండితులు ఘనంగా స్వాగతం పలికి వేదమంత్రోచ్ఛారణలతో ఆశీసులు అందించి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి వారి చిత్రపటం, ప్రసాదం బహుకరించారు. మండలి బుద్ధప్రసాద్ సతీమణి విజయలక్ష్మీ, కుమారుడు రాజా, కోడలు సాయి సుప్రియ, పెద్ద కుమార్తె కృష్ణ ప్రభ, అల్లుడు శీలం అశ్విని కుమార్, మనువరాలు అక్షర స్వామి ఉన్నారు.

మీడియా రంగానికి రామోజీ ఆదర్శం

విశాలాంధ్ర-అవనిగడ్డ : బహుముఖ ప్రజ్ఞశాలి, ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావ్ పత్రికా రంగానికే ఆదర్శం అని పలువురు పేర్కో న్నారు. ఆదివారం తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రామోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించి మాట్లాడారు. తెలుగు నాట తొలిసారి 24 గంటల వార్త స్రవంతికి శ్రీకారం చుట్టింది రామోజీరావ్ అని, పాత్రికేయులు, మిడియా రంగానికి ఆయన సేవలను కొనియాడుతూ పత్రికా రంగంలో నూతన వరవడిని సృష్టించారని, తెలుగు భాషాభివృద్ధికి, సిని రంగానికి రామోజీరావ్ చేసిన విశేష సేవలను కొనియాడారు. తెలుగు పాత్రికేయాన్ని వ్యవహారిక బాట పట్టించిన భాషా సంస్కర్త అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి అమరావతి పేరు సూచించారని, చేసే పనిని ప్రేమించే రామోజీరావ్ నేటి యువతరానికి ఆదర్శం అని, రామోజీ ఫిల్మ్ సిటీ ద్వారా చలన చిత్ర రంగానికి ఒక చక్కని వేదికను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు మెండు లక్ష్మణరావు, కర్రా సుధాకర్, బచ్చు రఘునాద్, విశ్వనాధపల్లి వెంకట స్వామి, గుంటూరు వినయ్, మండలి రాంమోహన్‌రావు, బచ్చు మురళి, సనకా బసవయ్య, పులిగడ్డ నాంచారయ్య, లింగం బాబూరావు, కంచర్ల ఆనంద్, నాగిడి రాంబాబు పాల్గొన్నారు.

కళారంగానికి టీడీపీ పెద్దపీట: యలవర్తి

విశాలాంధ్ర - గుడివాడ : కళారంగానికి పెద్ద పీఠ వేసి గతంలో చంద్రబాబు అధికారంలో ఉండగా గుడివాడ కళాకారులకు ప్రభుత్వం ద్వార నాటకులు చేయించి వారికి రూ.5లక్షలు అందించిన ఘనత టిడిపికే దక్కుతుందని మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. అదివారం స్థానిక నీలామహాల్ రోడ్డులోని కళాకారుల సంఘం కార్యలయంలో టిడిపి ఘనం విజయ సాధించినందుకు, పేద కళాకారులకు రూ.1000 చొప్పన అందించేందుకు ముందుకు విచ్చన ఉపాధ్యాయుడు శీరం శ్రీనివాసరావును సత్కరించే కార్యక్రమాన్ని సంఘం గౌవర అధ్యక్షుడు నెరుసు చింతయ్య అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న యలవర్తి శ్రీనివాసరావు శీరం శ్రీనివాసరావును దుశ్శాలువతో సత్కరించి, పేద కళాకారుల ఫించను అందజేశారు. ఈ సందర్భంగా యలవర్తి మాట్లాడుతూ కళాకారులు కళకళాడితే అ ప్రాంతం సుభీక్షంగా ఉంటుందన్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా కళాకారుల సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించి అదుకోవడం జరిగిందన్నారు. గుడివాడ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా 53వేల మెజార్టీతో గెలుపొందిన వెనిగండ్ల రాము సహకరంతో కళాకారుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గరావు, గోకరకొండ బలరామ్, టిడిపి నాయకులు కొలుసు రాజా, సంఘ అధ్యక్షుడు కొడాలి రాజా, కార్యదర్శి గాజులపల్లి కొండయ్య, ట్రజరీ కోటేశ్వరి, గౌవర ఉపాధ్యకుడు పి.స్వామిదాసు, నాయకులు శివాజీ, బి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.